ప్రచురణార్థం/ ప్రసారార్థం :

రైతు సంఘాలు ఇచ్చిన దేశవ్యాపిత బంద్‌కు రాష్ట్రంలో మద్దతు ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారికి సిపిఐ(యం), సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వ్రాసిన లేఖను సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్‌లు వైఎస్సార్‌సిపి కేంద్ర కార్యాలయ సమన్వయ కర్త ఎమ్మెల్సీ శ్రీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో అందజేశారు. ఆ లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము.

**– జె.ప్రభాకర్, ఆఫీసుకార్యదర్శి, 9490098433**

# CPI / CPI(M)

**భారత కమ్యూనిస్టు పార్టీ**
**ఆంధ్రప్రదేశ్ సమితి**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)**
**ఆంధ్రప్రదేశ్ కమిటీ**

విజయవాడ,

తేది : 25 సెప్టెంబర్, 2021.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
**రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు,**
**అధ్యక్షులు,**
**వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ,**
**తాడేపల్లి.**

**విషయం : సెప్టెంబర్ 27వ తేదీ భారత్ బంద్‌కు మద్దతు ఇవ్వలసిందిగా కోరుతూ...**

**ఆర్యా!**

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు నల్ల రైతు చట్టాలు రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోరుతూ, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణకై 500 రైతుసంఘాలతో కూడిన సంయుక్త కిసాన్‌మోర్చా (SKM) ఈ నెల 27వ తేదీన భారత్‌బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు వందలాది కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు, సంస్థలు మద్దతు ప్రకటించాయి. జాతీయ స్థాయిలో 19 రాజకీయ పార్టీలు బంద్‌కు మద్దతు తెలియజేశాయి.

ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలో విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతున్న విషయం మీకు తెలుసు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వవలసిన బకాయిలు ఇప్పటి వరకు విడుదల చేయలేదు. ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీలను తుంగలో తొక్కింది. పోలవరం ప్రాజెక్టుకు ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయడం లేదు. ఈ రకంగా రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తున్నది.

కావున రాష్ట్రంలో ఈనెల 27వ తేదీ జరిగే బంద్‌కు మద్దతు ఇవ్వవలసిందిగా వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

అభిందనములతో...

**వామపక్ష పార్టీల తరపున**

Ramakrishna

**(కె.రామకృష్ణ)**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి**

**(పెనుమల్లి మధు)**

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి**